క్లుప్తంగా

భద్రాద్రికి ప్రత్యేక బస్సులు

గుడివాడ టౌన్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడివాడ నుంచి భద్రాచలంకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ డిపో మేనేజర్ డి.రాజేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం నుంచి బస్సులు బయలుదేరతాయని చెప్పారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 7382903299, 7382901625 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వైభవంగా పద్మాల అంకమ్మతల్లి గ్రామోత్సవం



పమిడిముక్కల: గుర్రాల్లంకలో పద్మాల అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. ఉదయం గణపతిపూజ, పుణ్యాహం, అగ్నిధ్యానం, జలాధివాసం, రాత్రికి అగ్నిధ్యానం, మహాశాంతి హోమం చేశారు. శుక్రవారం అంకమ్మతల్లి అమ్మవారి, గణపతి, పోతురాజుస్వాముల విగ్రహ ప్రతిష్ట, భక్తులకు అన్న సంతర్పణ జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా



గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు శివారు రెడ్డిపాలానికి చెందిన గ్రామస్తులు మోదుగుమూడి అంకాలరావు, పామర్తి వీరరాఘవులు హైదరాబాదులో వీ క్యూబ్ పేరిట సాఫ్ట్‌వేర్ కోచింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఇబ్బందులు తలెత్తినపుడు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. వారం రోజులుగా గ్రామంలో మంచి నీటిని అందిస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తున్న వారి ఆదర్శాన్ని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అదే గ్రామంలోనే గాక చుట్టుపక్కల గ్రామాల్లో కూడా తమ వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందిస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్నారు.

ఉపాధి పనుల పరిశీలన



పెదపూడి(మొవ్వ): మొవ్వ మండలం పెదపూడిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కేవీ శేషు గురువారం పరిశీలించారు. పెదపూడి పంచాయతీ పరిధిలోని 25 గ్రూపులకు చెందిన 400 మంది కూలీలు మురుగు కాలువ పూడికతీత పనులు చేస్తున్న క్రమంలో కూలీల హాజరు పరిశీలించారు. ఇతర వివరాలను ఎఫ్ఏ చిగురుపల్లి ఏడుకొండలు ద్వారా వివరాలు తెలుసుకున్నారు.

26 మద్యం బాటిళ్ల స్వాధీనం



గుడివాడరూరల్: మద్యం అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సీఐ ఎంఎన్ దుర్గారావు హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రైల్వే ప్లేఓవర్ బ్రిడ్జి డౌన్ వద్ద అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పర్యవేక్షణలతో ఎస్ఐ నాగరాజు, సిబ్బందితో కలసి దాడి చేశామని తెలిపారు. మద్యం విక్రయిస్తున్న పోతురాజు సుదర్శనకుమార్‌ను అదుపులోకి తీసుకొని 26 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎస్ఐ నాగరాజు, రైటర్ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ మెజార్టీతో గెలిపించండి



కైకలూరు: నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసిన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి కోరారు. మండలంలోని వేమవరప్పాడు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ నున్న రాంబాబు, ఉప సర్పంచ్ జాజుల రాజు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



పామర్రు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కైకలూరులో ఈద్గా వద్ద ప్రార్థనలకు వస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

పామర్రు: రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొని సామూహికంగా నమాజ్‌లు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ యూనుస్ ఉమ్రి మాట్లాడారు. ఒకనొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు ప్రసిడెంట్ అరీఫ్, ముస్లిం మత పెద్దలు అబ్దుల్లా ఉమ్రి, ఇబ్రహీం, షోయిబ్, ఖలీక్, జమీస్ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే కొడాలి నాని...

గుడివాడ టౌన్: రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అన్ని మసీదులలో ఉదయం 10 గంటలకు రంజాన్ ప్రార్థనలు చేశారు. పరస్పరం ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బంటుమిల్లి రోడ్‌లోని మియాఖాన్ మసీదులో జరిగిన రంజాన్ వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సర్వమానవాళి సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ మత గురువులు నిర్వహించిన ప్రార్థనలో తాను పాల్గొనడం తన అదృష్టంగా భవిస్తున్నానని కొడాలి నాని అన్నారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, ధాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఉపాధ్యక్షుడు అలీబేగ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సర్దార్‌బేగ్, మైనార్టీ నాయకుడు మహ్మద్ ఖాసీం(ఆబు), అబ్దుల్ రహీం, మహ్మద్ షమ్ము, సాలేహా, అబ్దుల్ రజాక్, ఖాదర్‌బేగ్, మియాఖాన్ మసీదు అధ్యక్షుడు ఎండీ వలి పాల్గొన్నారు.

మసీదుల్లో నమాజ్‌లు...

గుడివాడరూరల్: అత్యంత పవిత్ర పర్వదినమైన రంజాన్ పండుగ వేడుకలను గురువారం ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని మల్లాయపాలెం, వలివర్తిపాడు, నూజేళ్ల తదితర గ్రామాల్లో మసీదుల్లో ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ రంజాన్ ఖురాన్ అవతరించిన మాసం అని చెప్పారు. నిగ్రహం, భక్తి, ధర్మనిష్ఠ, పాపభీతి, దయ, కరుణ, ప్రేమానురాగాలు, ఉపకారం, మేలు కోరడం, మానవ సేవ, దైవమార్గంలో స్థిరంగా ఉండటం, ఐక్యత, ఉత్సాహం అల్లాహ్, మహాప్రవక్త(స)తో అత్యంత సాన్నిహిత్యాన్ని పెంపొందించుకునేదే రంజాన్ మాసం అని వివరించారు.



గుడివాడలోని మసీదులో ఎమ్మెల్యే కొడాలి నాని

తోట్లవల్లూరులో ప్రత్యేక ప్రార్థనలు

తోట్లవల్లూరు: నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం గురువారం రంజాన్ పండుగను భక్తి,శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉదయాన్నే పిల్లలు, పెద్దలు పవిత్ర స్నానాలను ఆచరించి నూతన వస్త్రాలను ధరించి ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. తోట్లవల్లూరు అంజుమన్ బిల్డింగ్‌పై సామూహిక ప్రార్థనలు జరిపారు. మతగురువు హసన్ దైవసందేశం వినిపించారు. అనంతరం ఐక్యతా ప్రదర్శన నిర్వహించారు.

మొవ్వ: గత నెల రోజులుగా కొనసాగుతున్న రంజాన్ ఉపవాస దీక్షలు గురువారంతో ముగిసాయి. రంజాన్ పర్వదినాన్ని మొవ్వ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మొవ్వ, కోసూరు, కాజ, నిడుమోలు, భట్లపెనుమర్రు, పెదపూడి గ్రామాల్లోని మసీదుల్లో ఇమామ్‌ల ఆధ్వర్యంలో నమాజ్ చేసి కురాన్ పఠనం చేశారు. అలాగే ఈ వేడుకల్లో ఒకరినొకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

గుడ్లవల్లేరులో ప్రత్యేక ప్రార్థనలు....

గుడ్లవల్లేరు: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలు గుడ్లవల్లేరు మండలంలోని మసీదుల్లో గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కౌతవరం ఒకటో వార్డు, చెక్‌పోస్టు, తురాయిపాలెం, లంకాదొడ్డి, శేరీ దుగ్గుమిల్లి, కట్టవానిచెరువు, పెంజెండ్ర మసీదుల్లోని జరిగిన ప్రార్థనల్లో భారీగా పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

పామర్రు: వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ముస్లింలకు తోఫా పంపిణీ చేశారు. ముస్లిం మతపెద్దలైన ఎండీ ఖదీర్, ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ యూనస్, ఎండీ జమీల్, ఆరీఫ్, నయిముద్దీన్, హుస్సేన్, ఖాలిక్ తదితర స్థానిక ముస్లింలు అందరికీ పండుగ సందర్భంగా తోఫాలను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మండల ఆర్‌బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సుఖశాంతులు వెల్లివిరియాలి..

మండవల్లి: మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు నెల రోజులపాటు ఆచరించి అల్లాహ్ స్మరణతో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు జరుపుకున్నారు. మండలంలోని అల్లినగరం, నాగభూషణపురం, ఉనికిలి తదితర గ్రామాల్లో మసీదులను రంగులతో అలంకరించి దైవ ప్రార్థనలు నిర్వహించారు. ఏడాది పొడవునా సుఖ, శాంతులు వెల్లివిరిసే విధంగా ఆశీర్వదించాలని అల్లాను వేడుకున్నారు.

ప్రేమ, కరుణ కలిగి ఉండాలి

కైకలూరు: ఉపవాసాలు ముగించుకుని పవిత్ర రంజాన్ వేడుకను కైకలూరు నియోజకవర్గంలో ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక చిన్న, పెద్ద మసీదుల నుంచి ర్యాలీగా ఈద్గా వద్దకు ముస్లింలు చేరుకున్నారు. ఈద్గా వద్ద మత పెద్ద ముఫ్తీ ఇలాహుల్ హక్ అల్లా సందేశాన్ని అందించారు. ముస్లింలు దానధర్మాలు చేయాలన్నారు. అల్లా సూచించిన కరుణగుణం, ప్రేమ కలిగి ఉండాలని బోధించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ముస్లింలతో కలిసి ర్యాలీగా వచ్చారు. సంతమార్కెట్ వద్ద బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే తారసపడ్డారు. ఈద్గా ప్రార్థనలు అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు. ఎమ్మెల్యే డీఎన్నార్ పలువురు ముస్లింలను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిన్న మసీదు మతపెద్ద, ఆఫీజ్ వసీం, పెద్ద, చిన్న మసీదుల అధ్యక్షులు మహమ్మద్ జిలానీ పాషా, అబ్దుల్ హమీద్, ముస్లిం పెద్దలు మహమ్మద్ జహీర్, షేక్ రఫీ, ఎండీ ఆసిఫ్‌పాషా, మహమ్మద్ అస్లాం, రహీం, ఇక్బాల్, ఎండీ నూరిద్దిన్, ఎండీ ఖాసీం, షేక్ మూసా, గాలి బ్‌బాబు, ఎమ్మెల్యే కుమారుడు శ్యామ్ ఫణికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్

వెంట్రప్రగడ(పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ, కొర్నిపాడు, గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. వెంట్రప్రగడ మసీద్‌లో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాంక్షాంక్షలు తెలుపుకున్నారు.



తోట్లవల్లూరులో ప్రార్థనలు నిర్వహిస్తున్న మతగురువు హసన్



పామర్రులో తోఫా అందజేస్తున్న పార్టీ నాయకులు



కౌతవరం చెక్‌పోస్టు మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వైభవంగా శాంతి కల్యాణం



ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల శాంతి కల్యాణం గురువారం వైభవంగా జరిగింది. స్వామివారి జన్మనక్షత్రమైన కృత్తికా నక్షత్రం సందర్భంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేదికపై ఉంచి అందంగా అలంకరించి ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ తంతు జరిపారు. పలు గ్రామాలకు చెందిన దంపతులు పీటలపై కూర్చొని కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షణ చేశారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి



మండవల్లి: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయం కోరుతూ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు దూలం శ్రీఅనుపమ మూడుతాళ్లపాడు పంచాయతీ పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి చేసిన ప్రచారంలో, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పోటీ చేస్తున్నారని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు.

నేడు కార్యకర్తల సమావేశం

తోట్లవల్లూరు: మండలస్థాయి బూత్ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, తెలిపారు. గరికపర్రులోని సాయిబాబా కల్యాణ మండపంలో సాయంత్రం 5 గంటలకు జరిగే సమావేశానికి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని చెప్పారు.

మహనీయుడు జ్యోతిరావ్‌పూలే

ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతీరావ్‌పూలే అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. జ్యోతిరావ్ పూలే జయంతి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మెయిన్ రోడ్‌లోని మహాత్మ జ్యోతిరావ్ పూలే - సావిత్రీ భాయ్ పూలే విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని పూలే, సావిత్రీభాయ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం పనిచేసిన మహా నాయకుడు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రావులకొల్లు మల్లేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు కె. యశోద యామిని, ప్రధాన కార్యదర్శి తుమ్మా రమేష్, రూరల్ కన్వీనర్ బోయిన సోమశేఖర్, వై. గోవర్ధనరావు, సీనియర్ జర్నలిస్ట్ బండారు రాధాకృష్ణ, డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, నయనవరపు శేషుబాబు, బడుగు వెంకటేశ్వరరావు, మచ్చా పద్మ, మూడెడ్ల ఉమ, ఉమాశంకర్, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే ఆదర్శనీయుడు

ముదినేపల్లి రూరల్: ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే నేటి తరానికి ఆదర్శప్రాయుడని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు నిమ్మగడ్డ భిక్షాలు అన్నారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. భిక్షాలు మాట్లాడుతూ పూలే సమాజంలో మార్పు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. అట్టడుగు వర్గాల్లో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఘనత పూలేకు దక్కుతుందన్నారు. సర్పంచ్ నిమ్మగడ్డ కై కమ్మ, విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పడమట రమణ, అధ్యక్షుడు పళ్లెం పుణ్యేశ్వరరావు, నాయకులు జన్ను వెంకటేశ్వరరావు, ఈడే వాసు, గౌస్‌బేగ్, సోమల వరప్రసాద్ పాల్గొన్నారు.

అక్షరజ్యోతికి ఆజ్యం పోసిన జ్యోతిరావు పూలే

మండవల్లి: అక్షరజ్యోతికి ఆజ్యం పోసిన జ్ఞానజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అని అంబేడ్కర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త ఎల్ఎస్ భాస్కరరావు, ఉపాధ్యక్షుడు పాగోలు అభిషన్నారు. స్థానిక సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద మండవల్లి అంబేడ్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలే, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వట్టిప్రోలు మహేష్, ఎ.బాబి, దాకారపు సుహాస్ పాల్గొన్నారు.



పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కొడాలి నాని



పూలే విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

యలమర్రు(పెదపారుపూడి): అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని యలమర్రు గ్రామంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యవత పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ ఎంపీపీ వెలగల పద్మ, మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, మాజీ జెడ్పీటీసీ మూల్పూరి హరీష, మూల్పూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు

కైకలూరు: పేదల జీవితాల్లో జ్యోతులు వెలిగించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కైకలూరులోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్, పూలే, జగ్జీవన్ రామ్ వంటి నేతల ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముంగర నరసింహారావు, వివిధ గ్రామాల సర్పంచులు సంకు కోటేశ్వరరావు, ఉలిసి వసంతకుమారి, గురికిముక్కు మరియమ్మ, ఎంపీటీసీలు సాధు కొండయ్య, పట్టపు బాలమ్మ, కో-ఆప్షన్ సభ్యుడు శ్యామ్‌సుందర్, పీఏసీఎస్ అధ్యక్షులు పంజా రామారావు తదితరులు పాల్గొన్నారు.



యలమర్రులో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కైలే



జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



మండవల్లిలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహిస్తున్న అంబేడ్కర్ అసోసియేషన్ నేతలు

కొడాలి నానికి జన నీరాజనం

గుడివాడ టౌన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడాలి నానికి జనం నీరాజనం పలికారు. గురువారం స్థానిక 30వ వార్డు దనియాల పేటలో ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. ఎండ అధికంగా ఉన్నా పేదలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి నాని కోసం ఎదురుచూశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటా చేరాయి. ఈ నేపథ్యంలో మహిళలు పెద్ద ఎత్తున ప్రచారంలో స్వచ్ఛందంగా భాగస్వాములయ్యారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని తాము కోరుకుంటున్నామని వృద్ధులు, మహిళలు తెలిపారు. కొడాలి నానీకి జేజేలు పలుకుతూ ప్రచారంలో కొనసాగారు. గడప గడపకు వెళ్లి నాని ఓట్లు అభ్యర్థించారు. తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రజలు కొడాలి నానికి స్పష్టం చేశారు. ఆయనతో కలిసి కొంతదూరం నడిచారు. వృద్ధులు తమకు వస్తున్న పింఛను ఎంతో ఆదరణ ఇస్తుందని కొడాలి నానీని ఆలింగనం చేసుకుని వివరించారు. వృద్ధ మహిళలు తమకు అందుతున్న పథకాల వివరాలు వివరిస్తూ తాము లాభం పొందాం, జగనన్నకు అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఆసరా, రుణమాఫీ, చేయూత వంటి పథకాల ద్వారా తమ ఆర్థిక ఎదుగుదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేదోడుగా నిలిచిందని చెబుతూ మహిళలు ప్రచారంలో చిందులు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పెద్ద సంఖ్యలో అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు, వివిధ అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



నానీని ఆలింగనం చేసుకున్న వృద్ధుడు



కొడాలి నానికి హారతులు ఇస్తున్న మహిళలు

సంక్షేమం, అభివృద్ధిపై ప్రచారం

గుడివాడరూరల్: సంక్షేమ పాలన కొనసాగాలంటే ప్రజలందరూ మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)ని గెలిపించాలని గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణి విక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి తెలిపారు. మండలంలోని వలివర్తిపాడు గ్రామంలో గురువారం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి మద్దతుగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై తమ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, ఏఎంసీ డైరెక్టర్‌లు చుక్కా నాగలక్ష్మి, కలపాల కిరణ్, నాయకులు శాయిన నాగబాబు, మన్నే మహిదర్, కండవల్లి రవి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వలివర్తిపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్, ఎంపీపీ, జెడ్పీటీసీ

జగనన్నతోనే సుపరిపాలన

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

యలమర్రు(పెదపారుపూడి): రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని యలమర్రు గ్రామంలో మన ఇంటికి కైలే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌కు ఇంటింటా మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. అవ్వాతాతాలను ఆపాయ్యంగా పలకించారు. ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ పేదలకు అందుతున్న సంక్షేమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఎక్కడా వివక్ష, లంచాలకు తావు లేకుండా అర్హులకు లబ్ధి చేకూర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో ఎటు వంటి అవినీతి లేకుండా పాలన సాగించామన్నారు. వచ్చే ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు చేసి గెలిపించాలని విన్నవించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ ఎంపీపీ వెలగల పద్మ, స్థానిక పీఏసీఎస్ బ్యాంక్ అధ్యక్షులు మూల్పూరి నరేంద్ర, మాజీ జెడ్పీటీసీ మూల్పూరి హరీష, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు గోళ్ళ వెంకటేశ్వరరావు, కంభం డేవిడ్, కాటూరి అశోక్, చిరువోలు రాజేష్, తుమ్మపూడి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కైలే

పేద విద్యార్థికి బీవీఆర్ ట్రస్టు ఆర్థిక సాయం

తోట్లవల్లూరు: పేద విద్యార్థికి బీవీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన ఘటన మండలంలోని గరికపర్రులో జరిగింది. గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి గోళ్ల శివ ఇంజినీరింగ్ చదువుకు అయ్యే ద్వితీయ సంవత్సరం ఫీజును చెల్లించేందుకు బీవీఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత బొమ్మారెడ్డి వెంకటరెడ్డి ముందుకు వచ్చారు. దీనికి సంబంధించి రూ. 45 వేల ఫీజు నగదును గోళ్ల శివకు బీవీఆర్ యూత్ అధ్యక్షుడు శ్యామ్ గురువారం అందజేశారు. మొదటి సంవత్సరం చదువుకు కూడా ఫీజు మొత్తాన్ని బొమ్మారెడ్డి వెంకటరెడ్డి చెల్లించారని ఆయన తెలిపారు. తమ కుమారుడి చదువుకు కొండంత అండగా నిలుస్తున్న దాత వెంకటరెడ్డి, బీవీఆర్ యూత్‌కు శివ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బీవీఆర్ యూత్ కార్యదర్శి సుబ్బారెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థి శివకు ఫీజు నగదు అందజేస్తున్న శ్యామ్, సుబ్బారెడ్డి